క్లుప్తంగా

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే



సీఎం రేవంత్ రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డిని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హైదరాబాద్ లోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలివారు. తుంగతుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీలో పలువురి చేరిక



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న నర్సింగరావు

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన పలువురు యువకులు బుధవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏలె చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భువనగిరిలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు నర్ల నర్సింగరావు, చందుపట్ల వెంకటేశ్వర రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో చర్క దానయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, అరుణ్, వెంకటేష్, మల్లేష్, పబ్బురమేష్ , కట్ట దానయ్య, ప్రేమ్ కుమార్, కృష్ణ, భాషయ్య, శ్రీశైలం, నరేందర్ రెడ్డి, పబ్బు రాము పాల్గొన్నారు.

భగీరథ నీటిని సరఫరా చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డులో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని ఆ వార్డు ప్రజలు బుధవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదె వెంకటేశ్వర్లు, గనగాని మల్లేష్, డి.అరవింద రాయుడు, కూరాకుల అంజయ్య, చొగోని సత్యం గౌడ్, కొప్పుల రవీందర్‌రెడ్డి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్ పల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామస్తులు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కాల్నె భాస్కర్, రాజిరెడ్డి, వెంకటయ్య, పాండురాజు బాలయ్య, బిచ్యా నాయక్, పాషా తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి రూరల్ : మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణా రెడ్డి , మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్, జిలుగు సతీష్ పవన్, మాజీ ఎంపీటీసీ పాశం శివానంద్, కనుకుంట్ల కొండల్, ముక్కిడి బాలయ్య, నానెం కృష్ణ, సిర్పంగ చందు, మంగ ప్రవీణ్, తుమ్మేటి వెంకటేశ్, మోర లింగారెడ్డి, అన్నంగంటి రాజు, గోమారి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చే గువేరాకు నివాళి

చౌటుప్పల్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మార్క్సిస్ట్ విప్లవకారుడు చే గువేరా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి,నాయకులు మర్ల శ్రీశైలం, అంతటి లోకేష్, పబ్బు కృష్ణ, కొండూరి రాజు,రేగులగడ్డ అద్విత, అర్నవ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కానుగు పోషయ్య మృతి తీరనిలోటు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారుడు కానుగు పోషయ్య మృతి తీరనిలోటని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం కానుగు పోషయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, కోట మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి బాల్‌రెడ్డి, గొంగిడి వెంకట్ రెడ్డి, మర్రి బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, గుర్రం బాల్ రెడ్డి, పాండాల వెంకటేశ్, కాసుల ప్రసాద్, వీరేశ్, సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు పోలీస్ స్టేషన్లు అప్‌గ్రేడ్

- బీబీనగర్, ఆత్మకూరు(ఎం) పోలీస్‌స్టేషన్ల స్థాయి పెంచుతూ ఉత్తర్వులు జారీ
- ఇక నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా కొనసాగనున్న సీఐ
- బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్‌హెచ్‌ఓలు



ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్



బీబీనగర్ పోలీస్ స్టేషన్

ఆత్మకూరు(ఎం)/బీబీనగర్ : జిల్లాలోని రెండు పోలీస్‌స్టేషన్ల స్థాయి పెంచుతూ రాచకొండ కమిషనరేట్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా జోన్ పరిధిలోని బీబీనగర్, ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆత్మకూర్(ఎం) మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సుమారు 25వేల జనాభా ఉండడంతో మండలంలో భూసమస్యలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్ కేసులు ఎక్కువగా నమోదవుతుండడంతో ఈ పోలీస్ స్టేషన్ స్థాయిని పెంచగా.. వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారి మార్గంలో బీబీనగర్ పోలీస్ స్టేషన్ ఉండగా ఇక్కడ నేరాల సంఖ్య, ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడం, హైదరాబాద్‌కు చెరువలో స్టేషన్ ఉండడంతో ఇక్కడ సీఐ స్థాయి క్యాడర్ గల అధికారులకు ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు ఇవ్వాలని ఎప్పటినుంచో ప్రతిపాదనలున్నాయి. ఈ మేరకు రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌ను కూడా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు బీబీనగర్, ఆత్మకూర్(ఎం) పోలీసు స్టేషన్లకు ఇన్నాళ్లుగా ఎస్సైలే స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా వ్యవహరించగా పోలీస్ స్టేషన్ స్థాయి పెరగడంతో ఇక నుంచి సీఐ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా కొనసాగనున్నారు. ఎస్‌హెచ్‌ఓతో పాటు ఎస్ఐ, ముగ్గురు ఏఎస్ఐలు, సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.

బాధ్యతల స్వీకరణ

బీబీనగర్ మండల పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓగా సీఐ ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా సాల్మన్‌రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు.

రాజ్యాధికారమే బీసీల లక్ష్యం కావాలి



మాట్లాడుతున్న కొలుపుల అమరేందర్

భువనగిరి : రాజ్యాధికారమే బీసీల లక్ష్యం కావాలని రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో శక్తి మిషన్ ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికారం ఒక సమాలోచన అనే అంశం పై నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీలు ఆర్థికంగా ఎదగడంతో పాటు వి ద్య రంగంలో రాణించాలన్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు సాగాలని కోరారు. శక్తి మిషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కర్తాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర నాయకులు ఎస్‌బీ మల్లేశం,జిల్లా విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సభ్యులు శివలింగం ,లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు రాజునాయక్,బీజేపీ పట్టణ కమిటి అధ్యక్షుడు రత్నపురం బలరాం, నాయకులు ప్రవీణ్‌కుమార్, రాందేవ్, దేవరకొండ నర్సింహ్మాచారి,ప్రభాకర్, భాస్కర్, రాజేష్,రణదీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేఫ్టీ కిట్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

చౌటుప్పల్ రూరల్: కల్లుగీత కార్మికులకు రక్షణ కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ కిట్‌ను ఇస్తుందని ఎక్సైజ్ ఎస్ఐ ఎస్.శంకర్ అన్నారు. మండలంలోని దండుమల్కాపురం గ్రామంలోని కల్లుగీత కార్మికులకు సేఫ్టీ కిట్ల వినియోగంపై బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటి చెట్లు ఎక్కుతున్నప్పుడు గీతకార్మికులు ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి సేఫ్టీ కిట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ పబ్బు రాజుగౌడ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, ఎక్సైజ్ కానిస్టేబుల్ కె.తిరుమలేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు



బీబీనగర్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మండల పరిషత్ అధికారులు, సిబ్బంది

భువనగిరిటౌన్ : పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ శోభ రాణితో పాటు, హార్టీకల్చర్ అధికారి శోభాషిణి, పలువురు మహిళా ఉద్యోగులు పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడి సందడి చేశారు. అనంతరం స్థానిక పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆడి పాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ వాజీద్, సూపరిడెంట్ హరిశివకుమార్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో బుధవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలోని మహిళా ఉద్యోగులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. ఈ వేడుకల్లో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి



కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

భువనగిరిటౌన్ : కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మహారాజ్ అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాన్షీరాం వర్ధంతిని బుధవారం స్థానిక జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపించడానికి ధర్మ సమాజ్ పార్టీని డాక్టర్ విశారదన్ మహారాజ్ స్థాపించారని తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న పది సంవత్సరాల్లో బహుజన రాజ్యం స్థాపిస్తామన్నారు. అనంతరం నవంబర్ 3న నిర్వహించనున్న ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు లింగస్వామి, శ్రీకాంత్, మండల నాయకులు అశోక్, రవి, నరేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలను చెల్లించాలని ధర్నా



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీఓ మాజీద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ పంచాయతీకార్మికులు ఆరు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దసరాలోపు వేతనాలను చెల్లించకుంటే దసరా రోజు విధులను బహిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు బాబు, శ్రీను, స్వామి, శంకర్, జయమ్మ, శారద, కిష్టయ్య, దుర్గయ్య, మనీల, పద్మ, అమృత, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



మోత్కూరు : అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు : సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఫార్మాసిటీ ఏర్పాటును నిరసిస్తూ తలపెట్టిన పాద యాత్రకు వెళ్లకుండా స్థానిక బీఆర్ఎస్ నాయకులను బుధవారం పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి, మొరిగాల శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిట్టా సాయికుమార్, అన్నందాసు విద్యాసాగర్, బందెల శ్రీను, గజ్జెల్లి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: కొండంగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటీ ఏర్పాటును నిరసిస్తూ చేపట్టిన చలో కొడంగల్ కార్యక్రమానికి వెళ్లకుండా రామన్నపేట పోలీసులు బుధవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో బద్దుల ఉమారమేష్, దోమల సతీష్, ఎండీ ఆమేర్, బత్తుల వెంకటేశం, గర్దాసు విక్రం, బుర్ర శ్రీశైలం, బొడ్డుపల్లి రాజు, ఆవుల శ్రీధర్ పాల్గొన్నారు.

గుండాల : కొడంగల్‌లో ఫార్మాసిటీ ఏర్పాటును నిరసిస్తూ చేపట్టిన పాద యాత్రకు తరలివెళ్లకుండా బుధవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో నాయకులు సాయి, జటంగి నాగరాజు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఆలేరురూరల్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, పత్తి వెంకటేష్, శ్రీనివాస్, దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, నవీన్, టింకు తదితరులు పాల్గొన్నారు.



గుండాల : అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు ప్రా థమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి గురువులను సన్మానించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఒకరికొకరు తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవి అవతారంలో దుర్గామాత



రామన్నపేట : సిరిపురంలో నిర్వహించిన కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : దుర్గామాత వద్ద చండీహోమంలో పాల్గొన్న భక్తులు



గుండాల : చిన్నారులకు పలకలు, పెన్నులు అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



ఆత్మకూరు(ఎం): రహీంఖాన్‌పేటలో పూజలు నిర్వహిస్తున్న దుర్గామాత మాలధారులు

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవ రాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం దుర్గాదేవి సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ కేంద్రంలోని మద్దెలమ్మదేవి దేవాలయంలో చండీహోమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. దుర్గాకమిటీ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంద్రియాల గ్రామంలో క్రాంతియూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బండి కృష్ణ, ఎర్ర వెంకటేశ్, ఎర్ర చిన్నశంకరయ్య, విక్రమ్, బండి శివ, రాజశేఖర్, వాసుదేవ్, శ్రీను, ఎట్టయ్య, సాయి, మణి, భారత పురుషోత్తం, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సీత సత్యనారాయణ, కడవేరు వెంకటేశం, కర్నాటి బాలరాజు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా మాత మండపం వద్ద బుధవారం హోమం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం గోకారం గ్రామానికి చెందిన బైరు లక్ష్మణ్ శ్రీదేవి దంపతుల సహకారంతో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శిష్టి సతీష్, మాటూరి శివ, బచ్చు శ్రీనివాస్, గోగికార్ శ్యామ్ లాల్, పాతకోట నరేష్, సోమా శ్రావణ్, తుమ్మల పవన్, కొక్కుల ఆనంద్, మైసోళ్ల హరీష్, మాటూరి ప్రభాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ :మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద బుధవారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పర్నె శివారెడ్డి-రజిత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ముక్కుపుడుకను సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దోసూరి నర్సిరెడ్డి,వల్లందాసు సతీష్, రఘు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాత బుధవారం సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా చిన్నారులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీకాంత్, వెంకటేష్, బాలలింగం, చారి, రమేష్ శర్మ, ఆవుల వెంకన్న, శంకర్ పాల్గొన్నారు. మండలంలోని బండకొత్తపల్లి నిర్వహించిన దుర్గామాత పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ద్యాప కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, ఉపేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మర్యాల, తిమ్మాపూర్, నాగినేనిపల్లి గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత బుధవారం సరస్వతి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహా, కుషంగల సత్యనారయణ, జూపల్లి భరత్, కుక్కదువ్వు గణేష్, రాజేష్ పైలెట్, తంతపల్లి సత్తిరెడ్డి, పాపిరెడ్డి, పెంటారెడ్డి, ప్రవీణ్ గౌడ్, మోహన్ రావు, శివ యూత్ సభ్యులు కట్టా శ్రీకాంత్ గౌడ్, కృష్ణచారి, పండుగ రాజు, దామోదర్ గౌడ్,కేంసారం రావి, కుమార్, అనిత నేత, సంతు చారి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నెలకొల్పిన దుర్గాదేవీ మండపాల్లో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. రహీంఖాన్‌పేటలో దుర్గామాత మాలాధారులు పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని గౌడకాలనీలో నెలకొల్పిన దుర్గామాత బుధవారం భక్తులకు సరస్వతీదేవిగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా మండపం వద్ద చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. మండల కేంద్రంతో పాటు సిరిపురం గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత వద్ద బుధవారం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. బోగారం లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య పాల్గొన్నారు.



రామన్నపేటలో సర్వస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవ భక్తిని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తిని రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు ఆ నంద్, మాజీ ఉపసర్పంచ్ కాల్నె భాస్కర్, కృష్ణ, దుర్గామాత కమిటీ సభ్యులు శ్రీకాంత్, రాజలింగం, శ్రీశైలం, భాస్కర్, అర్జున్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్ : లింగోజిగూడెంలో..



బొమ్మలరామారంలో..



రామన్నపేట : బోగారంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఐ, ఎస్ఐ

మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ



మోత్కూరు : మున్సిపల్ సిబ్బందికి నూతన దుస్తులు పంపిణీ చేస్తున్న గుర్రం కవిత



రామన్నపేట : దుస్తులు పంపిణీ చేస్తున్న ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ ప్రతినిధులు

మోత్కూరు : మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకుని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత నూతన దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ సి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి..

రామన్నపేట : మండలంలోని వెల్లంకి పంచాయతీ సిబ్బందికి బుధవారం ఇడెం స్వరూపా స్మారక సేవాసంస్థ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఇడెం శ్రీనివాస్–రాధ దంపతులు, ఎంపీఓ రవూఫ్‌అలీ, పంచాయతీ కార్యదర్శి ఆర్.మోహన్, మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, గంజి రంగయ్య, అంకెం పాండు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టుకు పంచాయతీ కార్యదర్శి



ఎండీ నజీరుద్దీన్

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఎండీ నజీరుద్దీన్ ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యాడు. ఎస్జీటీ విభాగంలో రాష్ట్ర స్థాయి లో 160 సాధించి బుధవారం ఉపాధ్యాయ నియామక పత్రాన్ని అందుకున్నాడు. నజీరుద్దీన్ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం పట్ల తోటి పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

సీపీఎం పట్టణ కార్యదర్శిగా రాములమ్మ

మోత్కూరు : సీపీఎం పట్టణ కార్యదర్శిగా రాచకొండ రాములమ్మ ఎన్నికైంది. బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేషం నియామక పత్రాన్ని అందజేశారు.

సీపీఎం గ్రామ కార్యదర్శిగా తూనం సైదులు

గుండాల : మండలంలోని నూనెగూడెం గ్రామంలో బుధవారం సీపీఎం గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. సీపీఎం గ్రామ కార్యదర్శిగా తూనం సైదులును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు, భీష్మాచారి పలువురు నాయకులు ఉన్నారు.

మహిళల హక్కులపై నిరంతర పోరాటం

భువనగిరిటౌన్ : మహిళల హక్కులపై ఐద్వా నిరంతర పోరాటాలు చేస్తుందని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 3వ జిల్లా మహాసభను మంగళవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు ఆగడం లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న మహిళా చట్టాలు, హక్కులు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. అనంతరం ఐద్వా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా అవ్వారు రామేశ్వరి, బట్టుపల్లి అనురాధలను , సహాయ కార్యదర్శిగా దోనూరి నిర్మల, ఉపాధ్యక్షురాలిగా మల్లేపల్లి లలిత, కోశాధికారి కల్లూరి నాగమణిని ఎన్నుకున్నారు.

శివలింగాల ప్రతిష్ఠాపన



శివలింగాన్ని ప్రతిష్ఠిస్తున్న రమణానంద మహర్షి

భువనగిరిరూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో గల రమణేశ్వరంలో బుధవారం సద్గురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో 33 శివలింగాలను ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.